# సంధ్యవేళ పావురాలు

పొద్దున్నే లేచి చూస్తానా...!
మంచు కౌగిలంలో ముడుచుకున్న
ఈ ఆకుపచ్చని కవిత మీద
పావురాలింకా నిద్రపోతూనే ఉన్నాయి.
పాపం! పిచ్చి పావురాలమ్మా!
నూకలున్నాయనుకుని
సాయంత్రం పూట
నేలమీద వాల్తాయి.

—వసీరా



1988 వినాయకచవితి మినీ కవితల పోటీలో రు.50 బహుమతి గెలుచుకున్న రచన

"ఫోటో తెచ్చి యిచ్చిన వారికి ఆకర్షణీయమైన బహుమానం! దిన, వార, పక్ష, మాసపత్రికలలో ఎప్పుడైనా ప్రచురించబడిన 'కవి'గారి ఫోటో తెచ్చి యిచ్చినవారికి... అత్యంత ఆకర్షణీయమైన, అమూల్యమైన బహుమానం!! కవిగారి రచనలు పత్రికలన్నింటిలోనూ ప్రచురింపబడుతూ వుంటాయి. ఏ పత్రికలోనైనా ప్రచురితమైన ఆయన ఫోటోను కత్తిరించి పంపితే చాలు... ఎంత మంది పంపించినా, అంతమందికీ... విడివిడిగా... బహుమతి అందించబడుతుంది..."

ప్రకటన చదువుకున్న భాస్కర్ గట్టిగా మనసులో నిశ్చయించుకున్నాడు 'కవిగారి ఫోటో సంపాదించాలని'... ఆ అమూల్యమైన బహుమతి అందుకోవాలని..

పత్రికలకూ, భాస్కర్‌కూ చుక్కెదురు. కనీసం తెలుగు పత్రిక టైటిలయినా చదవడు. పత్రికల పేర్లు కూడా తెలియదు. అసలే ప్రవాసాంధ్రుడు. తెలుగు పత్రికలపై అంత సదభిప్రాయం లేనివాడు.

అయినా భాస్కర్ పత్రికల వేట ప్రారంభించాడు. మొదట పత్రికల పేర్లు చదవడం మొదలు పెట్టాడు. ఓహ్... ఎన్ని పత్రికలు. దిన, వార, పక్ష, మాస, ద్వైమాసిక, త్రైమాసిక పత్రికలు. వచ్చే నెల సంచికలు ఈ నెలలోనే విడుదలయ్యే కొన్ని పత్రికలు. భాస్కర్‌కు అనిపించింది—'ఎంత ప్రగతి సాధించిందీ పత్రికా రంగం...' అని!


ఓ పత్రిక విషయ సూచిక చూశాడు. కవిగారి 'కథ' పడింది. కథా రచయితల సచిత్ర నమూనాలతో కథలన్నీ కళకళలాడు తున్నాయి. రచయిత ఫోటో, పరిచయం, చకచకా పేజీలు త్రిప్పాడు. కవిగారి కథలో 'కవి, మద్రాసు' అనే వుంది.


ఈ పత్రిక కాకపోతే మరో పత్రికలో ట్రై చేద్దామను కున్నాడు. మరో పత్రికలో కూడా... అంతే...'కవి, మద్రాస్' అనే!

భాస్కర్ పట్టువదలని విక్రమార్కుడైనాడు.

ఓ పత్రిక కవిగారి కవితాను బంధం ప్రచురించింది. పది కవితలున్నాయి ఆ అనుబంధంలో! అన్నీ హృద్యమంగా, ముగ్ధమనోహరంగా... మకరంద మాధుర్యంతో... పనసతొనల్లా వున్నాయి. 'తెలుగు సాహిత్యంలో... ఇంత మాధుర్యం వుందా' అనిపించింది భాస్కర్‌కు. మళ్ళీ అదే పరిచయం. 'కవి, మద్రాస్.'

భాస్కర్‌లో పట్టుదల మరింత







ప్ర-
వరూధినీయమ్!

ప్రవరాఖ్యుడూ, వరూధినీ పేర్లు గురించి వివరిస్తూ విశ్వనాథవారు ఒక సారి యిలా చమత్కరించారుష!

'వరుడు' కాదు



# కవిగారి ఫోటో

- సూర్యప్రసాదరావు

హెచ్చింది. కవిగారి ఫోటోకై దుర్భిణీ వేసి వెదకడం మొదలు పెట్టాడు.

"నాకిష్టమైన రచయితతో నేను" కవిగారి సమగ్ర వ్యాఖ్యతో ఓ పత్రిక ప్రత్యేక సంచికను ప్రకటించింది. భాస్కర్ ఆ సంచికను ప్రత్యేకంగా కొన్నాడు. ఇష్టమైన రచయితతో ఇంట ర్వ్యూలో కవిగారి హృదయం పుల కరించి పాఠకులను పలకరించింది. మానవత్వపు విలువలపై, నైతిక ప్రమాణాలపై, సామాజిక స్పృహ పై ఆయన ప్రశ్నలు, రచయిత గారి జవాబులు పాఠకులను సంతుష్టాంత రంగులను చేశాయి. ఇంటర్వ్యూ చివర రచయితతో కవిగారు తీయించుకున్న ఫోటో ఫుల్ పేజీ ఆక్రమించింది. కవి గారి ఫోటో వుండాల్సిన స్థానంలో షాడో... అందులో... 'కవి, మద్రాస్' వుంది. భాస్కర్ క్షణం విశ్లేషుడయ్యాడు. చిక్కి నట్టే చిక్కి కవిగారి ఫోటో తప్పించుకుపోతోంది.

భాస్కర్ మరోసారి ఓడి పోయాడు. ఓడిపోయిన కొద్దీ భాస్కర్‌లో పట్టుదల పెరిగింది. ఇహ భాస్కర్ దృష్టి శీర్షికల వైపు మళ్ళింది.

'నా కిష్టమైన రచన...' ఆ రచయిత పేరు, ఫోటో ప్రచు రింపబడ్డాయి. అందులో కూడా కవిగారి హస్తం! ఆయన కిష్టమైన రచనలో మెరుపులు, సామాజిక స్పృహపై కవిగారి అద్భుతమైన అవ గాహన రచన చేసిన రచయితను మించిపోయింది. ఆయన అవగా హన బంగారానికి తావి అబ్బి నట్టు... ఆయన విశ్లేషణ పాఠ కుల ఆలోచనలను విశ్లేషించింది. అక్కడా ఆయన ఫోటో లేదు.

'నా అభిమాన పత్రికతో... ఆరు గంటలు' మరో శీర్షిక! ఆరు గంటలు ఆ పత్రికపై ఎలా వెచ్చించిందీ... ఏ శీర్షిక ఎంత టైము తీసుకున్నదీ... ఏ శీర్షిక పాఠకులకు ఎలా ఉపయోగిం చేదీ... అదీ సారాంశం! అందు లోనూ కవిగారు ప్రవేశించారు. ఆ శీర్షికలో ఫోటో వేయించు కోనిది ఆయన ఒక్కడే.

భాస్కర్ కళ్ళు పత్రికలను తిరగవేస్తూనే వున్నాయి.

పత్రికల నిండా బోలెడు ఫోటోలు.

'నన్ను కథా రచనకు ఉపక్ర మింపచేసిన సంఘటన - స్పందన' స్పందించిన రచయిత, ఆ అను భవం, ఆయన ఫోటో!

'అభిమాన కథా నాయకుని... ఎందుకు అభిమానించానంటే...' కథా నాయకునితో తీయించుకో లేకపోయినా... ఆయన ఫోటో ప్రక్కనే అభిమాని ఫోటో...

'మది దోచుకున్న శృంగార సినీతార...' ఆమె ప్రక్కనే అభి మాని ఫోటో...

'నా జీవితంలో ప్రాముఖ్యత సంతరించుకున్న సంఘటన...' వివరిస్తూ వివరణకర్త ఫోటో.

'వారు... మావారు... మా శ్రీవారు... శ్రీమతిగారు... ఎలా వుండాలంటే' ఊహలను, కలలను కలబోసుకున్న కళా కారుల చిత్తరువులూ...

'కలం స్నేహానికై' అర్రులు చాచే స్నేహశీలుర ఛాయా చిత్రాలు...

ఇంకా ముందంజ వేసిన పత్రి కలలో 'నాకీ పత్రిక అత్యంత ప్రియాతి ప్రియమైనది...' ఎందు కంటే... పత్రికా ప్రియుల ఫోటోలు...

ఉత్తరాల రచయితలకు సైతం ప్రోత్సాహం, ఉత్సాహం కలి గించాలనే సదుద్దేశంతో వారి ఫోటోలకు సైతం ప్రోత్సాహ మిచ్చే పత్రికలూ...

ఫోటోలు... ఫోటోలు... ఫోటోలు...

పత్రికల నిండా ఫోటోలు... కలం పడితే చాలు... కంగ్రాచ్యు లేషన్స్ చెప్పే పత్రికల నిండా ఫోటోలు...

పుస్తకాలు చదువుతూ తీయించుకున్న రచయితల ఫోటోలు...

రాస్తున్నట్లు తీయించుకున్న 'వ్రాయసకారుల' ఫోటోలు...

అందమైన పోజుల్లో... అందాల హీరోల్లా తీయించుకున్న రచయి తలు...

ఆలోచిస్తూ... ఆ రూపాన్ని భద్రపరచిన రచయితలు...

ఫోటోలు... ఫోటోలు... ఎక్కడ చూచినా ఫోటోలు... ఎన్నో ఫోటోలు...

కవిగారి ఫోటో తప్ప!

ఉత్తరాల రచయిత నుండి ఉన్న తెగిరిన రచయిత వరకూ అన్నీ... ఫోటోలే... కవిగారి ఫోటో తప్ప!!

పాపం... భాస్కర్‌కేం తెలు స్తుంది.

ఆయన 'కవి' అనీ...

'క' అంటే కనిపించకుండా...

'వి' అంటే వినిపించేవాడని!!


## అంకితం

'కవి' అంటే అర్థం చెప్పిన 'ఆత్రేయ' గార్కి కృత జ్ఞతలు.

ఈ మినీ కథకు ప్రేరణ... పత్రికలలో ఎక్కడా కనిపించకుండా కేవలం 'వినిపించే' ఆంధ్రుల ఆహ్లాద రచ యిత మల్లాది వేంకట కృష్ణమూర్తిగారికి...

కనక ప్రవరుడు. (అంటే వరూధిని ప్రవరుణ్ణే మూసే నాటికి అతను వివాహి తుడు కదా.)

అలాగే 'వధువు' కాదు కనక ఆమె వరూధిని అయింది. ఇది ఒక శబ్ద విశేష చమత్కారము.



### అప్పు

'అప్పారావుగారూ! ప్లీజ్ సార్! ఓ వెయ్యి రూపాయిలన్నా సర్దండిసార్! పిల్లలుగలవాడ్ని సార్'' వేడుకుంటున్నాడు సుబ్రావ్.

''ఎప్పుడూ డబ్బుల్లేవంటావ్ వడ్డీ లెప్ప ట్నుండి మొదలుపెట్టావ్?'' అడిగాడు స్నేహితుడు.

''వడ్డీయా పాడా? రెండు వేలు అప్పు పెట్టాడు సం. నుంచి తిరుగుతున్నాడు పాపం'' అసలు విషయం చెప్పాడు అప్పారావ్.

— శ్రీరంగ, భద్రాచలం